


# వార్త మిర్రర్

గురువారం, సెప్టెంబరు 8, 2022

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 5 | వెల 4/-


# మోసేటోళ్లకే బరువు మాట్లాడేటోళ్లకు ఏం తెలుసు..?

**కాంగ్రెస్, బీజేపీపై హరీశ్ విమర్శ.. సిద్దిపేట జిల్లాలో పింఛన్ల పంపిణీ**

**రాజగోపాల్‌పేట చెరువులో చేప పిల్లల విడుదల**



సిద్దిపేట, సెప్టెంబర్ 7 : కాంగ్రెస్, బీజేపీ నేతలను రాజగోపాల్‌పేట చెరువులో ముంచితే.. చెరువులోకి కాళేశ్వరం నీళ్లు వచ్చాయో లేదో తెలుస్తుందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, తెలంగాణలో కరెంట్ సరఫరాపై కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. 'మోసేటోళ్లకు బరువు.. పని చేసేటోళ్లకు విలువ తెలుస్తది. ఢిల్లీలో, గాంధీభవన్‌లో కూసుండి మాట్లాడేటోళ్లకు ఏం తెలుస్తది' అని పేర్కొన్నారు. సిద్దిపేటతోపాటు సిద్దన్నపేట గ్రామంలో మంత్రి హరీశ్‌రావు బుధవారం ఆసరా పింఛన్లను పంపిణీ చేశారు. నంగునూరు మండలం రాజగోపాల్‌పేట చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయానికి ఒకప్పుడు యాసంగిలో నీళ్లు లేక బోర్లు ఎండిపోయి, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవని గుర్తుచేశారు. ఇప్పుడు నీళ్లు పుష్కలంగా లభిస్తున్నాయని, కూలీలు దొరకడం లేదని అన్నారు. బీహార్ నుంచి కూలీలు వచ్చి నాట్లు వేస్తున్నారని చెప్పారు. ఇవన్నీ బీజేపీ, కాంగ్రెస్ నేతలకు కనిపించడం లేదని ఎద్దేవాచేశారు. వారిని తీసుకొచ్చి రాజగోపాల్‌పేట చెరువులో ముంచితే కాళేశ్వరం జలాలు కనిపిస్తాయని అన్నారు.

### నాడు కాంగ్రెస్ పుర్రెగుర్తు తెచ్చింది

అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ బీడీలపై పుర్రెగుర్తు తెచ్చిందని, ఇప్పుడు బీజేపీ 28 శాతం జీఎస్టీ మోపి బీడీ పరిశ్రమను ఇబ్బందుల్లోకి నెట్టిందని హరీశ్‌రావు విమర్శించారు. 16 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ.. అక్కడ రూ.2 వేల పింఛన్, రైతులకు 24 గంటల కరెంట్ ఉచితంగా ఇస్తే చెప్పాలని సవాల్ చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చినమాట ప్రకారం పింఛన్‌ను రూ.2016కు పెంచి అందిస్తున్నారని చెప్పారు. టీడీపీ హయాంలో పింఛన్ రూ.75 ఇచ్చేవారని, ఎవరైనా చనిపోతేనే మరొకరికి పింఛన్ వచ్చేదని, ఇక కాంగ్రెస్ హయాంలో రూ.200 పింఛన్ కొంతమందికే వచ్చేదని మంత్రి గుర్తుచేశారు.

### తిన్నరేవు తలవాలి

కాంగ్రెస్ హయాంలో చెరువుల్లో నీళ్లు ఇంకిపోయేవని, బోర్లు వేసి, మోటర్లు పెట్టి వ్యవసాయం చేసేవారని మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని కాలంతో పనిలేకుండా చెరువులు నిండుగా నీటితో కళకళలాడుతున్నాయని అన్నారు. తిన్నరేవు తలవాలని.. మీరంతా సీఎం కేసీఆర్ సార్‌కు చల్లని దీవెనలు ఇవ్వాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి వనరుల్లో వందశాతం సబ్సిడీతో చేపపిల్లలు వదిలి మత్స్యకారులకు ఉపాధి చూపుతున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు చేపల మార్కెటింగ్, చేపల రవాణాకు సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా 75 శాతం రాయితీలపై వాహనాలు అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ పాల్గొన్నారు.




# అరుదైన డాక్యుమెంట్లు భద్రం

## ఇరాన్‌తో స్టేట్ ఆర్కైవ్స్ ఒప్పందం

## టీహబ్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో సంతకాలు

హైదరాబాద్ : రాష్ట్రంలోని పురాతన పత్రాలు, రికార్డులను భద్రపరిచేందుకు తెలంగాణ స్టేట్ ఆరైవ్స్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌తో ఇరాన్ కల్చరల్ హౌస్, నూర్ ఇంటర్నేషనల్ మైక్రోఫిల్మ్ సెంటర్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్, ఇరాన్ రాయబారి డాక్టర్ అలీ చెగేని, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, తెలంగాణ ఆర్కైవ్స్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ జరీనా, నూర్ ఇంటర్నేషనల్ మైక్రోఫిల్మ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మోహదీ ఖాజే పీరి సమక్షంలో బుధవారం టీహబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్కైవ్స్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అధికారులు మాట్లాడుతూ.. భారత్‌లోని ప్రముఖ ఆరైవ్‌లలో ఒకటైన తెలంగాణ స్టేట్ ఆరైవ్స్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో బహమనీ, కుతుబ్ షాహీ, ఆదిల్‌షాహీ, మొఘల్ రాజవంశాలకు సంబంధించిన 4.3 కోట్లకుపైగా అరుదైన డాక్యుమెంట్లు, చారిత్రక రికార్డులు ఉన్నట్టు తెలిపారు. వీటిలో 80% రికార్డులు హైదరాబాద్ దకన్ ప్రాంతంలోని పూర్వపు రాజవశీయుల అధికారిక భాషలైన క్లాసికల్ పర్షియన్, ఉర్దూలో ఉన్నట్టు వివరించారు. వీటితోపాటు అనేక చారిత్రక కళాఖండాలు, 1956 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైన జీవోలు, గెజిట్లు సైతం ఉన్నట్టు చెప్పారు. భవిష్యత్తు తరాల కోసం వీటిని పదిలపర్చాల్సిన అవసరం ఉన్నదని, ఇందుకయ్యే ఖర్చును పూర్తిగా ఇరాన్ ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

## థర్డ్ ఫ్రంట్ కాదు.. అది మెయిన్ ఫ్రంట్




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 'మెయిన్ ఫ్రంట్' కోసం బీజేపీయేతర పార్టీలన్నీ కలిసిరావాలని బీహార్ సీఎం నితీశ్ కుమార్ పిలుపునిచ్చారు. బీజేపీయేతర పార్టీలు కలిస్తే థర్డ్ ఫ్రంట్ కాదని, అదే 'మెయిన్ ఫ్రంట్' అని పేర్కొన్నారు. అయితే దీనికి ఎవరు నాయకత్వం వహిస్తారనే విషయం తర్వాత నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ఢిల్లీలో ఉండి, పలు ప్రతిపక్ష పార్టీల నేతలతో నితీశ్ సమావేశమయ్యారు. బుధవారం ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో సమావేశమయ్యారు.

## శ్రీరామోజు హరగోపాల్‌కు కాళోజీ పురస్కారం

### ఈనెల 9న ప్రదానం

### మంత్రి శ్రీనివాస్‌గౌడ్,ఎమ్మెల్సీ కవిత అభినందనలు



హైదరాబాద్ : 2022 కాళోజీ నారాయణరావు పురస్కారానికి ప్రముఖ కవి, చరిత్ర పరిశోధకుడు శ్రీరామోజు హరగోపాల్‌ను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈనెల 9న ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేస్తారు. అవార్డు కింద రూ.1,01,116 నగదు, జ్ఞాపికను అందజేస్తారు. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.

## నీట్ ఫలితాల్లో తెలంగాణ హవా



న్యూఢిల్లీ/హైదరాబాద్ : దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన నీట్ యూజీ-2022 ఫలితాలు బుధవారం రాత్రి విడుదలయ్యాయి. రాజస్థాన్‌కు చెందిన తనిష్క మొదటి ర్యాంక్ సాధించగా.. ఢిల్లీకి చెందిన వత్స ఆశిష్ బాత్రా రెండో ర్యాంకు సాధించాడు. కర్ణాటకకు చెందిన హృషికేశ్ నాగభూషణ్ గంగూలీ, రుచా పవోషీ వరుసగా మూడు, నాలుగు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులూ సమానంగా 99 పర్సెంటైల్ సాధించారు. ఈ ఏడాది 18.72 లక్షల మంది నీట్‌కు దరఖాస్తు చేసుకోగా, 9.93 లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు. అఖిల భారత ర్యాంకుల్లో తెలంగాణ విద్యార్థులు సత్తాచాటారు.



# జాతీయ జెండాపై బీజేపీ, ఆరెస్సెస్ దాడి :రాహుల్

కన్యాకుమారి, సెప్టెంబర్ 7: జాతీయ జెండాపై ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ దాడి చేస్తున్నాయని, జెండా వారి వ్యక్తిగత ఆస్తిగా చూస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ దుయ్యబట్టారు. మత, భాషా ప్రాతిపదికన దేశాన్ని విభజిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' తమిళనాడులోని కన్యాకుమారి నుంచి బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ యాత్ర కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 5 నెలల పాటు 3,570 కిలోమీటర్ల మేర సాగనున్నది. దేశంలోని ప్రతి వ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నాశనం చేస్తున్నాయని, ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని రాహుల్ ఆరోపించారు. చరిత్రలోనే ఎన్నడూ చూడనంత దారుణమైన ఆర్థిక సంక్షోభంలో దేశం ఉన్నదని, అదే సమయంలో అత్యధిక నిరుద్యోగిత రేటు ఉన్నదని, దేశం భారీ విపత్తు దిశగా వెళ్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీసీలను విస్మరిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు

**బి ఆర్ ఎస్ ఎస్ మద్దతుతో బీసీ అభ్యర్థిని బరిలో నిలబెడతాం**

**మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ : బద్దుల మురళీకృష్ణ యాదవ్.**



మునుగోడు, వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నికల్లో ప్రధాన పార్టీలు బీసీలను విస్మరిస్తే బీసీ రాజ్యాధికార సాధన సమితి మద్దతుతో బీసీ అభ్యర్థిని ఉప ఎన్నికల్ల బరిలో నిలబెడతామని మునుగోడు నియోజకవర్గ బీసీ రాజ్యాధికార సాధనసమితి కన్వీనర్ బద్దుల మురళి కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో 72% ఉన్న బీసీలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారికి రాజకీయ అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంలో బీసీలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని వారికి టికెట్ కేటాయిస్తే గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంఘాల నుంచి యువజన సంఘాల నుంచి నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి వినతులు వస్తున్నాయని తెలిపారు. ప్రధాన పార్టీలు బిసిల కి అవకాశం కల్పిస్తారని ఇప్పటివరకు చూశా మని వారికి అవకాశం ఇవ్వడంలో పార్టీలు జాప్యం చేస్తున్నాయని తెలిపారు. బీసీలకు అవకాశం ఇవ్వకుంటే అర్హులైన బిసి అభ్యర్థులను రంగంలోకి దింపడమే తప్ప ఇంకో అవకాశం లేదని అన్నారు. ఉప ఎన్నికల్లో బీసీ రంగంలోకి దిగితే ప్రధాన పార్టీలకు డిపాజిట్లు కూడా రావని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రధాన పార్టీలు కళ్ళు తెరిచి బీసీలకు ప్రాధాన్యత ఇచ్చి అవకాశం కల్పించాలని లేనిపక్షంలో బీసీల ఐక్యత చాటి చెప్తామని పేర్కొన్నారు.

### త్వరలో బీసీ ఆర్ఎస్ఎస్ మునుగోడు నియోజకవర్గం ఏర్పాటు

మునుగోడు నియోజకవర్గ బీసీ రాజ్యాధికార సాధన సమితి ( బీసీ ఆర్ ఎస్ ఎస్) కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు బద్దుల మురళీకృష్ణ యాదవ్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలం నుండి బీసీ హక్కులు, రాజ్యాధికారం కోసం ఉద్యమించే వారిని ఈ కమిటీ లోకి తీసుకో నున్నట్లు తెలిపారు. మండలాల వారీగా బీసీ ఆర్ ఎస్ ఎస్ కమిటీ లు, అనుబంధ కమిటీల ఏర్పాటు కు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలో బీసీ ఆర్ ఎస్ ఎస్ ను బలమైన శక్తి గా తీర్చి దిద్దుతామని చెప్పారు. చౌటుప్పల్ లో నిర్వహించిన బీసీ సదస్సు విజయ వంతం అయిందని, త్వరలోనే నియోజక వర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో సదస్సులు ఏర్పాటు చేసి, బీసీ లలో రాజకీయ చైతన్యానికి తమ వంతు కృషి చేస్తామని బద్దుల మురళీకృష్ణ యాదవ్ తెలిపారు.

# మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీలో పలు పార్టీల కార్యకర్తల చేరిక

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. బుధవారం మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో 18 వార్డ్ హనుమాన్ నగర్ కు చెందిన 200 మంది కాంగ్రెస్ బిజెపికి చెందిన నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ రైతుల పేదల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది అని అన్నారు. కేంద్రంలోని బిజెపి కార్పొరేట్లకు దోచి పెడుతూ నిత్యావసర ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తోందని విమర్శించారు. కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని కావున ప్రజలు కెసిఆర్ కు మద్దత్తు గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్నురెడ్డి రాజు, స్థానిక కౌన్సిలర్ లు తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.





## తహసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన జే. శ్రీనివాస్

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండల తహసిల్దార్ జే. శ్రీనివాసులు బుధవారం నాడు నూతన బాధ్యతలు తీసుకోవడము జరిగినది. చిట్యాల మండల తహసిల్దార్ గా పనిచేసిన యం. క్రిష్ణా రెడ్డి తహసీల్దార్ మునుగోడు మండలమునకు బదిలీపై వెళ్ళడం జరిగినది. నూతన బాధ్యతలు తీసుకున్న తహసిల్దార్ శ్రీనివాసును టిడిపి మండలపార్టి మాజీ అధ్యక్షులు మహమ్మద్ జహంగిర్ కట్టా సుధాకర్ గౌడ్ శాలువాతో సన్మానించారు.

# గిరిజన గురుకులాల ఆర్‌సిఓల నిర్లక్ష్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలి




మిర్యాలగూడ వార్తమిర్రర్ : గురుకుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ సి ఓ లు ప్రిన్సిపల్ లపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం లో అధికారిని రాధికకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. గురుకుల సమస్యలపై అధికారులకు ఎన్నోసార్లు దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ వాస్తవంగా నాణ్యమైన భోజనాన్ని అందించలేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోజూ గుడ్డు, బూస్ట్ అందించాల్సి ఉండగా 500 మంది విద్యార్థులు ఉన్న దామరచర్ల గిరిజన పాఠశాలలో నాలుగు లీటర్ల పాలలో 4 బకెట్లో నీళ్లు పోస్తున్న ఆర్ సి ఓ పట్టించుకోవడంలేదని అన్నారు. దేవరకొండ ,హాలియా ,దామరచర్ల, మిర్యాలగూడ గిరిజన బాలికల బాలుర విద్యార్థులకు వారానికి ఒకసారి మాత్రమే గుడ్డు పే దుతున్నారని అన్నారు. అరటిపండు స్నాక్స్ పెట్టకుండా విద్యార్థుల కడుపు కోరుతున్నారని అన్నారు. తక్షణమే విద్యార్థులకు మెనూ ప్రకారము నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ సి ఓ, ప్రిన్సిపల్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా ,ఎం జగన్ ,ఉపేందర్, తరుణ్ ,ఆకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## మలకపేట హాస్పిటల్ లో మిత్రుని పరామర్శించిన జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు. సికీలా మెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్. యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పి వినోద్ కుమార్ ని. నారాయణపూర్ సర్పంచ్ శ్రీహరి. పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పారు వీరి వెంట తడబోయిన శ్రీనివాస్. ఏలే భాస్కర్ సంగిశెట్టి ధనంజయ పాల్గొన్నారు

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎండి జహంగీర్



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మేజర్ న్యూస్ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన చిట్యాల టిడిపి మాజీ మండల అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్, కట్ట సుధాకర్ గౌడ్ అనంతరం మాట్లాడుతూ కుల మత వర్గ బేధాలు లేకుండా ప్రజలంతా కలిసి వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొనడం సమైక్యతా భావానికి మారుపేరు ఈ ఉత్సవాలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం ,కిషన్ లాల్, కార్డియన్ ,బోయ వెంకటేష్ పాల్గొన్నారు .

# ఆపదలో ఉన్న నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటా

**అరవిండ్ల నాగరాజు, రాములమ్మల కుటుంబాని పదివేల ఆర్థిక సహాయం**

**బాధితుడికి అవసరమైన మందులను జనరిక్ మెడికల్ షాప్ లోఅందిస్తామని హామీ**

**టిఆర్ఎస్ హుజూర్ నగర్ సీనియర్ నేత,జిన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి**



సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి : పాలకీడు మండల కేంద్రంలో పక్షవాతంతో రెండు కాళ్లు, కండ్లు పోగొట్టుకుని దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న అరవిండ్ల నాగరాజు, రాములమ్మల కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ పరిస్థితులను తెలుసుకొని టిఆర్ఎస్ హుజూర్ నగర్ సీనియర్ నేత,జిన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి చలించిపోయారు తక్షణ అవసరాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు.ఇద్దరు పిల్లలు కలిగిన ఈ నిరుపేద కుటుంబం వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తుండగా సంవత్సరం క్రితం నాగరాజు పక్షవాతం బారినపడడంతో కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. పేదరికంలో ఉన్న వీరికి కనీసం నివాస గృహం లేకపోవడం, పక్కనే కస్తూర్బా స్కూల్ లో పనిచేసే కూలీలకు వేసిన తాత్కాలిక గుడిసెలో జీవనం వెల్లదీస్తున్నారు. భర్తను కంటికి రెప్పలా చూసుకోవాల్సి రావడంతో భార్య కూడా కూలి పనికి వెళ్లలేని పరిస్థితి ప్రతి నెల వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహాయం కొరకు ఎదురుచూడాల్సిన దీనస్థితి ఉందని ఆమె చిన్నారెడ్డి ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. ఈ వివరాలను తెలుసుకున్న జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి పూర్తి అర్హులుగా ఉన్న నాగరాజుకు ప్రభుత్వం అందించే వికలాంగుల పెన్షన్, ప్రభుత్వ వైద్యం అందించడానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బాధితుడికి అవసరమైన మందులను అతి తక్కువ ధరలో ప్రతినెల నేడుచర్ల మండల కేంద్రంలోని అరబండి లక్ష్మీనారాయణ జనరిక్ మెడికల్ షాప్ లో అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి నివాస గృహం మంజూరు అయితే మొదటి అవకాశం ఈ కుటుంబానికి కల్పించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకీడు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ సుంకరి క్రాంతి కుమార్,ధీరావత్ శివ నాయక్,జింకల భాస్కర్, జంపాల శ్రవణ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి కొండ పెద్ద ఎల్లయ్య, మాతంగి రాకేష్, గని, మామిడి సురేష్, మస్తానమ్మ, మీసాల చంటి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే కార్మికులు సమస్యలను పరిష్కరించాలి

హుజూర్నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : మేళ్లచెరువు ప్రియా సిమెంట్ కార్మికుల 7 వ రోజు జరుగుతుంది సమ్మె చేసిన ప్రియ కాంట్రాక్ట్ కార్మికులకు పరిశ్రమ యాజమాన్యం కార్మికులపై కేసులు పెట్టడంతో పోలీస్ స్టేషన్ కి వచ్చినారు ఇది సరైనది కాదని తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కేసులు ఇప్పుడు పెట్టిన కార్మికులు విడుదల చేయాలని కృష్ణపేట్ ఏరియా సిమెంట్ క్లస్టర్ కమిటీ నాయకులు శీతల రోషపతి యాజమాన్యానికి కోరారు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ లో కార్మికులు కలిసి ధైర్యం గా ఉండాలని పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ళని ధైర్యంగా ఉండాలని తెలిపినారు ప్రియా సిమెంట్ యాజమాన్యం కాంట్రాక్టు కూర్చొని చర్చించి కొన్ని సమస్యలు పరిష్కారం చేసినారు వేతనం తక్షణమే ఒక నిర్ణయానికి రావాలని ఏజ్ బోర్డు ప్రకారంగా వేతనాలు ఇవ్వాలని స్కిల్ అండ్ స్కిల్ ఐ స్కిల్ కేటగిరిలో వేతనం కట్టించాలని కోరారు పరిశ్రమ మొండిగా వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు అరెస్ట్ అయినవాళ్లు నాగేశ్వరరావు నాగరాజు రమేష్ శంకర్ చంద్రగిరి రామారావు బ్రహ్మయ్య నాగులు మీరా తదితరులు ఉన్నారని తెలిపారు

# కాంగ్రెస్ హయాంలో ఉచిత కరెంట్ కాదు ఉత్త కరెంట్

**ఉచితాలు వద్దు అనే బిజెపికి బుద్ధి చెప్పాలి- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**పేదల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వం మాది- జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్**



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ : జగిత్యాల అర్బన్ మండలంలోని థరూర్, మోతె, తిప్పన్నపెట్, హస్నాబాద్,అంబరిపెట్ నూతన ఆసరా పింఛన్లు,కళ్యాణ లక్ష్మి,సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కొత్తగా ఆసరా పింఛన్లు అందుకుంటున్న 390 మందికి శుభాకాంక్షలు.ఇకనుంచి మీకు నెల నెల రూ. 2016 అందుతాయి.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీకు పింఛన్ రు. 75 ఉండే.ఎవరైనా చనిపోతేనే తప్ప వారి స్థానంలో నాడు కొత్తవి ఇచ్చేవి కావు.ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 200 చేసింది. కానీ ఒంటరి మహిళలకు,చేనేత, గౌడ పింఛన్లు ఇవ్వలేదు. కానీ మేము మాత్రం ఏకంగా 10 ఇంతలు పెంచి, రు. 2016 చేసాము.పింఛన్ల డబ్బు పెరిగింది పింఛన్ల సంఖ్య పెరిగింది.ఇది మా ప్రభుత్వంలో జరిగిన మార్పు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇస్తాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.కన్న కొడుకు చీర కొని ఇవ్వకపోయినా పెద్ద కొడుకు కేసీఆర్,బతుకమ్మ చీర ఇస్తున్నరు.బిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి ఇస్తున్నరు.మాకు కులం లేదు మతం లేదు.పేదలందరికీ భరోసా ఇవ్వడమే మా ప్రభుత్వ లక్ష్యం.కరోనా వల్ల కొంత ఇబ్బంది ఉండే. అయినా పేదలను కడుపులో పెట్టుకొని చూస్కున్నాడు. పది కిలోల బియ్యం ఇచ్చాడు. సమయానికి పింఛన్లు ఇచ్చారు.ఢిల్లీలో కూర్చున్న వారు కాళేశ్వరం మీద విమర్శలు చేస్తరు.భూమికి బరువయ్యే పంట పండుతుంది. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి కాబట్టి ఇది సాధ్యం అయ్యింది.కొంత మంది ఉచితాలు వద్దు అంటారు.కాంగ్రెస్ జమానాలో ఉచిత కరెంట్ కాదు ఉత్త కరెంట్.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్,ఎంపీపీ ములాసపు లక్ష్మి,సర్పంచ్లు ప్రభాకర్,స్వప్న,రౌతు జయ,లక్ష్మణ్ రావు,గంగాధర్,ఎంపీటీసీ మల్లారెడ్డి,అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ రావు,పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ దామోదర రావు,రైతు బంధు మండల కన్వీనర్ జంబర్తి శంకర్,వార్డ్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,ఆధికారులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అభినందన, సన్మాన మహోత్సవం పైడిమడుగు.

వార్త మిర్రర్ కోరుట్ల, సెప్టెంబర్ 7 : జడ్. పి. ఎచ్. ఎస్. పైడిమడుగు పాఠశాల నుండి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు, శ్రీ అంబటి వెంకట్ రాజం , గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయ, విద్యార్థి బృందం ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో కోరుట్ల మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ, గౌరవ సర్పంచు ల ఫోరమ్ అధ్యక్షులు దారి శెట్టి రాజేష్, గ్రామ సర్పంచ్ దమ్మీ బీమా రెడ్డి, పాఠశాల విద్య కమిటీ చైర్మెన్ ఆడెపు గణేష్, ఏం. పి. టి. సి, మాధరి గోపాల్, కల్లూరు, జోగ న్ పల్లి, వెంకటాపూర్, సర్పంచులు, కె. డి. సీ. సి. చైర్మన్ జగన్ మోహన్, పోస కమిటీ సభ్యులు, సత్యం రెడ్డి, శ్రీనివాస్, తదితరులు, ఎం. పి. పి. ఓ. నీరజ మేడం, కోరుట్ల, కథలాపూర్, మల్లాపూర్, మండలవిద్యాధికారులు, గంగుల నరేశం, ఆనంద్ రావు, శ్రీనివాస్, సీనియర్ గాజీటెడ్ ప్రధానోపాధ్యాయులు భూపతి, పైడిమడుగు గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులందరు, అంబటివెంకట్ రాజం ను, వివిధ అంశాల లో పాఠశాల అభి వృద్ధి కీ కృషి చేసినందుకు, వారిని ప్రశాంసి స్తూ ఘనగా, సన్మానించారు.

### భువనగిరి నియోజకవర్గంలోని

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం రెడ్డి నాయక్ తండ పంచర్ల బోర్డు తండా లో హెచ్ఎండిఏ ఎస్ డి ఎఫ్ నిధులచే అండర్ డ్రైనేజీ వరకు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పళ్ళ శేఖర్ రెడ్డి. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే గ్రామాలలో మౌలిక వసతులు మెరుగు పడ్డాయని అన్నారు గ్రామాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు కొండంత భరోసా. టిఆర్ఎస్ నేత : బత్క అశోక్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం అనాజిపూర్ గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ కార్యకర్తలకు సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో . ఆరోగ్య లక్ష్మి మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ కళ్యాణ లక్ష్మి ఆడ బిడ్డలకు బతుకమ్మ చీరలు ఒంటరి మహిళలకు పెన్షన్లు కెసిఆర్ కిట్లు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు కొండంత భరోసా ఇస్తున్నారు అని అన్నారు టిఆర్ఎస్ నాయకులు బత్క అశోక్



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పొట్ట జనార్ధన్ గౌడ్ ను పరామర్శించిన జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలామెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ మండలం కోతుల పురం గ్రామానికి చెందిన పొట్ట జనార్దన్ గౌడ్ కొత్తపేట లో రోడ్డు ప్రమాదానికి గురై గాయాలు తగలడంతో కొత్తపేట నివాసంలో కలిసి పరామర్శించిన సికీలా మెట్ల శ్రీహరి తడబోయిన జనార్ధన్ ఏలే భాస్కర్ సంగిశెట్టి ధనంజయ్ జనార్ధన్ పరామర్శించారు


# నూతనంగా మంజూరైన పెన్షన్ కార్డ్డల పంపిణీ



కోరుట్ల సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ : జగిత్యాల అర్బన్ మండల ధరూర్,మోతే,తిప్పన్న పెట్,హస్నాబాధ్,అంబారీ పెట్ గ్రామాల్లో 390 మందికి నూతనం గా మంజూరైన పెన్షన్ కార్డ్ లను మరియు 17 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 8లక్షల రూపాయల విలువగల చెక్కులను,21మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ .ముఖ్యమంత్రి చిత్ర పటానికి లబ్ది దారులతో కలిసి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే,జెడ్పీ చైర్మన్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ములసపు లక్ష్మి, జెడ్పీటీసీ మహేష్,మాజీ ఎ ఎంసీ చైర్మెన్ దామోదర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు,సర్పంచులు ప్రభాకర్,స్వప్న రాజేశ్వర్ రెడ్డి,జయ రాజ లింగం,లక్ష్మణ్ రావు,గంగాధర్,ఎంపీటీసీ లు రాజశేఖర్.రెడ్డి, మల్లారెడ్డి, ఉపసర్పంచులు మహేష్,బుచ్చన్న, వెంకటేష్,నారాయణ, పీఏ cs వైస్ చైర్మన్ సురేందర్, ఎంపిడిఓ గంగాధర్, డిటి రాజేందర్ రావు,ఎంపీవో సలీం,గ్రామ శాక అధ్యక్షులు. వెంకటి, వెంకటేష్,మల్లేశం,రైతు బంధు మండల కన్వీనర్ జుంబర్తి శంకర్,మండల యూత్ అధ్యక్షుడు శేకర్,మండల పార్టీ ఉపధ్యక్షులు గంగాధర్,మండల సంయుక్త కార్యదర్శి నరేందర్ రావు,మాజీ వైస్ ఎంపీపీ మహేష్, మాజీ సర్పంచ్ గంగాదర్,నాగరాజు,లక్ష్మణ్,భీమ్ రావు, సద్దాం, గంగ మల్లయ్య, శంకర్, రత్నాకర్,వెంకట్ రాజం, గ్రామనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ కార్డులను అందజేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమనిబికోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా పెన్షన్ మంజూరయిన వార్డు నెంబర్ 3, 4, 7,8, 11, 12 ,13, 14, 15, 30,వ వార్డు లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో సుమారు 8 ,వేల కొత్త పెన్షన్లు మంజూరు కాగా,కోరుట్ల పట్టణానికి 1,515 ,పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు కాగా,ఇంకా 5 ,లక్షల మందికి త్వరలోనే పెన్షన్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు.ఇంకా పెన్షన్లు రాని వారు ఆందోళన చెందవద్దని ,అర్హులైన వారికి కూడా కొత్తగా అప్లికేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసి పెన్షన్లు ఇప్పిస్తామని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా 2,016 ,రూపాయల పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ,చైర్మన్ అన్నం లావణ్య ,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ ,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ ,మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,15వ వార్డ్ కౌన్సిలర్ ఆడేపు కమల మధు,తదితర కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు




# అంగన్వాడిల బలోపేతానికై కస్తూరి ఫౌండేషన్ కృషి



మునుగోడు.వార్త మిర్రర్ : ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీల బలోపేతానికై కస్తూరి ఫౌండేషన్ వీలైనంత మేర సహాయ సహకారాలు అందిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ అన్నారు బుధవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో 3.50 లక్షల వ్యయంతో అంగన్ వాడి పాఠశాల భవన నిర్మాణం, ప్రాథమిక పాఠశాల భవనానికి రంగులు బొమ్మలు వేయడం,పిల్లలు ఆడుకునే ఆట సామగ్రి అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ ని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ చరణ్ మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ 2007 సంవత్సరంలో ప్రారంభమైనప్పటి నుండి విద్యా రంగాన్ని సేవా రంగంగా ఎంచుకొని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నార నీ తెలిపారు అంగడివాడి కేంద్రాలకు సొంత భవనాలు లేక కిరాయి భవనాల్లో కొనసాగిస్తున్నారని,చాలా చోట్ల అంగడివాడి కేంద్రాలు మంజూరైన భవనాలకు నిధులు లేక మధ్యలోనే నిలిపివేసిన భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి భవనాలను నిర్మించాలని కోరారు. గర్భిణీ మహిళలు కేంద్రాలకు వచ్చినపుడు కనీసం కూర్చోవడానికి కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో అంగన్ వాడి పాఠశాలను అభివృద్ధి పరచడమే తమ లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో డి.సి.సి.బి డైరెక్టర్ శ్రీ కుంభం శ్రీనివాస్ రెడ్డి , గ్రామ సర్పంచ్ పగిల్ల బిక్షం , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్,కాంప్లెక్స్ HM యాదగిరి , సిడిపిఓ కవిత,గ్రామ ఉప సర్పంచ్ కుంభం యాదగిరి రెడ్డి, అంగన్ వాడి టీచర్ బొందు భాగ్య లక్ష్మీ రవీందర్ , ఫౌండేషన్ సభ్యులు సాగర్ల లింగయ్య ,మహేష్ ,పిన్నింటి నరేందర్ రెడ్డి ,నవీన్ రెడ్డి ,జహంగీర్ ,వేణు కుమార్ ,గ్రామ ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు

## వార్డ్ పెన్షన్స్ పంచాంగ అడ్డు పడ్డ మాజీ కౌన్సిలర్

కోరుట్ల సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో ఎం ఎల్ ఏ సమక్షంలో రౌడీయిజం చేస్తున్న మాజీ కౌన్సిలర్ రియాజ్ ఫొటోకల్ ప్రకారం పెన్షన్స్ ఇవ్వలేరు కౌన్సిలర్లు ఉండాగా మాజీ కౌన్సిలర్ స్టేజిమీదకి పిలిసిన మున్సిపల్ఆపిసర్స్.బీజేపీ కి భయపడి ఫొటోకల్ తప్పిన టీ ఆర్ ఎస్ నాయకులు సిగ్గు మనం ఉంటే ఇక్కడి నుండి వెళ్లిపో అని చెప్పిన తు అన్న గాని నదగ్గరే పక్కనే ఉన్న మాజీ కౌన్సిలర్ రియాజ్ ఎం ఎల్ ఏ అంటే ఎంతో గౌరవం ఈరోజు దిగజారిన మున్సిపల్ అధికారులు టీ ఆర్ ఎస్ కోరుట్ల పట్టణ శాఖ నాయకులు ఇకనైనా మారండి లేకుంటే కాలగర్భంలో కలిసిపోతారుఅని. హెచ్చరించిన బీజేపీకౌన్సిలర్ మడవేణి నరేష్



# ఆసరా పింఛన్లు పంపిణీ కార్యక్రమం



వార్త మిర్రర్ ఆమనగల్ : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీలో ఈరోజు ఆసరా పింఛన్లు కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో 450 సంక్షేమ పథకాలు ఉన్నా ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు అందులో భాగంగా ఆసరా పింఛన్లు వితంతులకు అందులకు వృద్ధులకు పెన్షన్ మంజూరు చేయడం జరిగింది అలాగే రైతు బీమా ఐదు లక్షల ఇస్తున్నాము కొత్త రేషన్ కార్డు కోరకు రిక్వెస్ట్ పెట్టాము త్వరలో 575 కొత్త పింఛన్లు ఇవ్వబోతున్నాము ఇప్పుడు రాష్ట్ర మొత్తంలో కొత్తగా పది లక్షల మందికి మంజూరు అయినవి ఆమంగాల్ లో త్వరలో సదరం క్యాంప్ కూడా ఏర్పాటు చేస్తాము అమంగల్ లో గవర్నమెంట్ హాస్పిటల్ ని సి ఎస్ ఇ బెడ్స్ పడకల హాస్పిటల్ గా తీర్చిదిద్దాము మంచినీటి సరఫరా కు 37 కోట్లు తో పనులు చేపడుతాము ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రెండు కోట్లు వ్యయంతో ప్రారంభం కానుంది కూరగాయల మార్కెట్ నాలుగు కోట్ల రూపాయలు తో ప్రారంభం కానుంది అలాగే కల్వకుర్తి తాలూకాలో మూడువేల డబుల్ బెడ్ రూమ్ లు ఇండ్లు మంజూరైనవి వాటిని పార్టీలకు ఆతీతంగా అర్హులు అయినా వారందరికీ ఇవ్వడం జరుగుతుంది అలాగే సొంత ఫ్లాట్ కలిగి ఉన్న వారికి మూడు లక్షల రూపాయలు సాంక్షన్ చేయిస్తాము గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందేలా చూస్తామని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సభాముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అమంగల్ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ వైస్ చైర్మన్ దుర్గయ్య కౌన్సిలర్లు కృష్ణ యాదవ్ శ్రీశైలం యాదవ్ విజయ్ చెన్నకేశవులు గోరటి నరసింహ శ్రీకాంత్ సింగ్ శేఖర్ పాల్గొన్నారు.

# కేసిఆర్ నాయకత్వంలోనే పేద ప్రజల సంక్షేమం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



కోరుట్ల సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమనిబికోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు.స్థానిక పద్మశాలి సంఘ భవనంలో నూతనంగా పెన్షన్ మంజూరయిన 16 ,25 ,26, 27 ,28 ,29 ,31,32 ,33 ,వ వార్డు లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో సుమారు 8 ,వేల కొత్త పెన్షన్లు మంజూరు కాగా,కోరుట్ల పట్టణానికి 1,515 ,పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు కాగా,ఇంకా 5 ,లక్షల మందికి త్వరలోనే పెన్షన్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు.ఇంకా పెన్షన్లు రాని వారు ఆందోళన చెందవద్దని ,అర్హులైన వారికి కూడా కొత్తగా అప్లికేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసి పెన్షన్లు ఇప్పిస్తామని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా 2,016 ,రూపాయల పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ,చైర్మన్ అన్నం లావణ్య ,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ ,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ ,మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ ,కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్,రుద్ర శ్రీనివాస్,ఎంబెరి నాగభూషణం, మాడివేణి నరేష్ ,తదితర కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నా

## పోషక ఆహార వార్షికోత్సవాలు



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో పోషక ఆహార వార్షికోత్సవాలు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహార పదార్థాలు తీసుకోవాలి వాటిని ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలి మునగాకులో ఏ బి డి సి అన్ని విటమిన్లు ఉంటాయి ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఎక్కువగా తీసుకోవాలి మన శరీరానికి బ్లడ్ అనేది ఎక్కువగా లభిస్తుంది గుడ్లు, పాలు, బెల్లం, పట్టీలు, ఎక్కువగా వాడాలి ఆకుకూరలు కూడా వాడాలి ఈ కార్యక్రమంలో నేటి జానకమ్మ ,బి లక్ష్మి ,నీరజ ,పిల్ల తల్లులు తదితరులు పాల్గొన్నారు



## ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటుంది పైళ్ళ ఫౌండేషన్ : భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలంలోని నిరుపేద కుటుంబంలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు పైళ్ళ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు సూరపల్లి గ్రామంలో 42 కుటుంబాలకు ఆకుతోట భాయి తండా 34 కుటుంబాలు పచ్చర్ల బోర్డు తండా లో 15 కుటుంబాలకు ఆర్థిక సహాయం భువనగిరి ఎమ్మెల్యే పైల్లా శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యకల శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మునుగోడు తహసీల్దార్‌గా మాలి కృష్ణారెడ్డి



మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు మండల నూతన తహశీల్దార్ గా మాలి కృష్ణారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు చిట్యాల మండలానికి బదిలీపై వెళ్లగా, చిట్యాల తాసిల్దార్ గా పనిచేస్తున్నా కృష్ణారెడ్డి మునుగోడు కు బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా తహసీల్దార్ విలేకర్లతో మాట్లాడుతూ రెవెన్యూ సంబంధ విషయాలలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తానన్నారు తమ భూ సమస్యల గురించి రైతులు నేరుగా తనని సంప్రదించాలని సూచించారు నూతన బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ కు కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు




## చెత్త సేకరణ బండ్ల పంపిణీ
### మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ : జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ చేతుల మీదుగా శానిటేషన్ సిబ్బందికి చెత్త సేకరణ కోసం చెత్త సేకరణ బండ్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్,కౌన్సిల్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ్ల జగదీష్,కౌన్సిల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పంబల రాము,కౌన్సిలర్స్, డీ ఈ రాజేశ్వర్, ఎస్ ఐ బలే ఎల్లం,అశోక్,హెల్త్ అసిస్టెంట్ లత,నాయకులు ,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గండి వందలాది ఎకరాలు వరదలో మునక

మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ ,ఖమ్మం ,కృష్ణాజిల్లాలో లక్షలాది ఎకరాల్లో వ్యవసాయానికి నీరు అందిస్తున్నా నాగార్జునసాగర్ ఎడమ కాలువ బుధవారం సాయంత్రము నల్గొండ జిల్లా నిడమనూరు మండలం లోని ముప్పారం వద్ద కాలువకు గండి పడి వేలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయి. ఇటీవలనే వ్యవసాయదారులు వరి నాట్లు చేశారు. ఎడమ కాలువకు గండి పడటంతో ఎకరాల వరి నాట్లు దెబ్బతినడమే కాకుండా భూములలో మట్టి కొట్టుకు పోయి రైతులు భూములను సారవంతం కోల్పోతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ వరి నాట్లు కోసం తమ దగ్గర మిగిలిన పెట్టుబడి అంతా వరినాట్ల కోసం ఖర్చు చేశామని ఈ కాలువకు గండి ఏర్పడడంతో ఈ ప్రాంతంలో ఉన్న రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కావున తక్షణం ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువ మరమ్మతులు చేపట్టడంతో పాటు పంట నష్టం కలిగించిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు ప్రభుత్వాన్ని శాసన సభ్యులు కోరుతున్నారు.

# అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎంఎల్ఏ

## స్నేహశీలి ఫ్రెండ్స్ యూత్ వారు

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## టీపీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్ , వార్త మిర్రర్ : గణనాధుడి ఆశీస్సులతో ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని టీపీసీసీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. లంబోదరుని నవరాత్రుల సందర్భంగా బుధవారం కొత్తపేట్ డివిజన్ లోని భరత్ నగర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాలనీ అసోసియేషన్ అధ్వర్యంలో లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఆయన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేపీఆర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు. గణేష్ నవరాత్రి మహోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయని, వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటున్నదని, పూజలు, అన్నదాన కార్యక్రమాలతో మండపాలు కళకళలాడుతున్నాయని అన్నారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేటట్లు దీవించాలని కోరుకున్నానని అన్నారు. నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు కోరుట్ల మునిసిపల్ చైర్మన్ అన్నం లావణ్య – అనిల్ మరియు 21 వ వార్డు కౌన్సిలర్ ఎం డీ. అన్వర్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపల్ పరిధిలో గల యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, సాగర్ల గోవర్ధన్,గంటా శ్రీనివాస్ రెడ్డి,దాసరి నర్సింహా,జిట్టా చంద్రకాంత్,కోమటిరెడ్డి అమరెందర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు నీల శివప్రసాద్, ఆవుల ఆనంద్ , అన్నదాన దాతలు సాల్వేరు బాలరాజు-మమత యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎంఎల్ఏ

కోరుట్ల సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ : స్నేహశీలి ఫ్రెండ్స్ యూత్ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు కోరుట్ల మునిసిపల్ చైర్మన్ అన్నం లావణ్య – అనిల్ మరియు 21 వ వార్డు కౌన్సిలర్ ఎం డీ. అన్వర్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల్లో 101 నామినేషన్లు వేస్తాం

## లారీ యజమానుల సంఘం జేఏసీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్



చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికల్లో లారీ యజమానుల సంఘం జేఏసీ తరపున 101 నామినేషన్లు వేస్తామని జేసీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ అన్నారు. చౌటుప్పల పట్టణ కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లారీ యజమానుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరి దృష్టి మునుగోడు నియోజకవర్గం మీద ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని రవాణా రంగ కార్మికులు, ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి లారీ యజమానుల సంఘం అన్నీ కలిసి జే ఏసి గా ఏర్పడి పలువురు మునుగోడు నియోజకవర్గంలో 101 మందితో నామినేషన్ లు వేస్తామని తెలిపారు. వెంటనే జిల్లా మంత్రి అప్రమత్తమై లారీ యజమానుల సంఘం నాయకుడు అధికార పార్టీ సర్పంచ్ తో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగాన్ని ఉద్ధరిస్తున్నట్టుగా, రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలమైన వాక్యాలు అబద్ధపు ప్రచారం చేయించారని ఆరోపించారు. జేఏసీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆ ప్రెస్ మీట్ జరిగిందన్నారు. దీనిని జేఏసీ పూర్తిగా ఖండిస్తూ. అధికార పార్టీ నాయకుడిగానే మాట్లాడాడని తెలియజేశారు. లారీ యజమానుల డిమాండ్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే లారీ యజమానుల సంఘాల నాయకులు మునుగోడు ఉప ఎన్నికల్లో 101 మందితో నామినేషన్ వేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డి మహేష్ యాదవ్,జేఏసీ నాయకులు కే శేఖర్ రెడ్డి, లింగస్వామి యాదవ్,వెంకటేష్ గౌడ్,శ్రీశైలం యాదవ్, లింగస్వామి, మల్లేష్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బుల్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల మహ్మదాబాద్ గ్రామంలో బొడ్రాయి సమీపంలో బుల్స్ యూత్ ఆధ్వర్యంలో మునగాల దామోదర్ రెడ్డి సుశీల దంపతుల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపూర్ ఎస్ఐ యుగేందర్ గౌడ్, చిమిర్యాల సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహ్మదాబాద్ ఉప సర్పంచ్ సమరసింహారెడ్డి మాధురి, ఒకటో వార్డ్ నెంబర్ నల్లమోతు చైతన్య, మునగాల రమణారెడ్డి, మునగాల గోవర్ధన్ రెడ్డి,నల్లబోతు సురేష్, నరసింహ, చిలక వెంకటేష్, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెంటనే ఏర్పాటు చేయాలి: దిండు భాస్కర్

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు దిండు భాస్కర్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసి విద్యకు దూరమవుతున్న విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మండల మున్సిపల్ బీజేవైఎం కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులతో చౌటుప్పల్ మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓ సూరజ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు దిండు భాస్కర్ మాట్లాడుతూ.చౌటుప్పల్లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని చౌటుప్పల్, నారాయణపురం, పోచంపల్లి, వలిగొండ, మండలాలకు చెందిన చెందిన విద్యార్థులు శతాబ్దం కాలంగా అనేక ఉద్యమాలు చేస్తుంటే 2018 ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సభా ముఖంగా 15 రోజుల్లో చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి. నేటికీ 4 సంవత్సరాలు గడుస్తున్న చౌటుప్పల్ డిగ్రీ కళాశాల కనీసం శంకుస్థాపన నోచుకోలేదని మండిపడ్డారు. ఇక్కడ విద్యార్థులు చదువు కోసం ఎంతో డబ్బులు వెచ్చించి హైదరాబాద్ కు వెళ్లి చదువుకోవాలంటే స్తోమత లేక ఎంతోమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. వెంటనే చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ఆర్డిఓ కు



వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు ఆలే చిరంజీవి, మునగాల రాజశేఖర్ రెడ్డి, సుర్వి రాజు, చింతకింది కిషోర్, చింతపల్లి వినయ్, పాల వెంకటేష్, శివ, ఎర్రబోయిన శీను, రాపర్తి ప్రదీప్, జాల మల్లేష్, శ్రీశైలం, శ్రీనివాసరెడ్డి, బుడ్డ మల్లికార్జున్, రాజకుమార్, పబ్బు శ్రీకాంత్, వెంకటేష్, కిరణ్, శివ, గూడూరు మంజునాథ రెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

### అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నవోదయ యువజన సంఘం సభ్యులు

వార్త మిర్రర్ : రాజాపూర్ మండల కేంద్రంలో నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద యువజన సంఘం సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లే శ్రీను, పెద్ద కుర్వ ఆల్లె తిరుపతయ్య, సింగల్ విండో డైరెక్టర్ తక్కనపల్లి రాజు, కుమార్, మల్లేష్, సున్నపు శ్రీను, రవి, శ్రీను, నవీన్, రాజు, జంగయ్య, శ్రీశైలం, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు

# భారత్ జోడోయాత్ర విజయవంతం కావాలి

## కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితేనే పేదలకు మేలు

## బడంగ్ పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శివనారాయణపురం శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి ఆలయంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర. పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ, బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమా మహేశ్వర స్వామి వారి ఆలయంలో 1116 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ పార్టీ చేపడుతున్న అరాచక పాలనను ఎండకడుతూ, దేశంలో నిరుద్యోగులు, రైతులు, మహిళలు, బలహీన వర్గాలపై భారం వేసి వారి జీవితాలను చీకటి మయం చేసి కార్పొరేట్ వ్యవస్థకు పట్టం కడుతున్న బిజెపి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకొని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొని రావడంలో శ్రీ రాహుల్ గాంధీ సఫలీకృతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించనున్నారని అరాచక పాలనను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టనున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను దోచి దేశాన్ని రాష్ట్రన్ని అప్పుల పాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి అమరేందర్ రెడ్డి, జిల్లా నాయకుడు బంగారి బాబు, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు జంగయ్య, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు అమృత నాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుబాన్ యాదవ్, నాయకులు ఎర్ర జైహింద్, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, వెంకటేష్ గౌడ్, వరుణ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలకేంద్రంలో గల చెన్నవెల్లి గ్రామానికి చెందిన ఎడ్ల జంగమ్మ అనారోగ్యంతో మరణించారు, ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జనంపల్లి అనిరుద్ కి తెలుపగా ఆయన మృతికి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా 5000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కిసాన్ సెల్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, తోట తిరుపతి రెడ్డి, పార్వతి రెడ్డి, సాయిలు, , ఆంజనేయులు, ఆంజనేయులు, రాములు, లక్ష్మయ్య,. శేఖర్, వెంకటయ్య, జంగయ్య, జి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బలపూర్ గణేశుడిని దర్శించుకుని పూజలు చేసిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్ వార్త మిర్రర్. గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా బాలాపూర్ మరియు బడంగ్ పేట్ వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరు సుఖశాంతులతో ఉండాలని ఆ గణనాథుడిని కోరుకోవడం జరిగింది...టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, నేనావత్ బాలునాయక్, బడంగ్ పేట్ పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్ రెడ్డి, కమిటి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి, మహిపాల్, నాయకులు జంగయ్య, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, వరుణ్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు...

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038

# బిజెపి విభజన, విచ్ఛిన్న రాజకీయాలకు వ్యతిరేకం భారత్ జోడో యాత్ర

**మోడీ 8 ఏళ్ల పాలనలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు**

**ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి?**

**అన్ని వర్గాల సంక్షేమం కోసమే రాహుల్ పాదయాత్ర**

**కేంద్రంలో, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలే**

**బడంగ్ పేట కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి**





బాలాపూర్, వార్త మిర్రర్ : మోడీ సారథ్యంలో ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విభజన ,విచ్ఛిన్న రాజకీయాలకి వ్యతిరేకంగా మా అభిమాన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర విజయవంతం చేయాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి కోరారు.బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద బావి వెంకట్ రెడ్డి, నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో భారత్ జోడోయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి హాజరయ్యారు. బడంగ్ పెట్ గ్రామ పరిధి లోని శివాలయం గుడిలో 1116 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవారు మల్లారెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో 2014 లో అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ మోడీ సారథ్యంలో ఉన్న ఈ 8 సంవత్సరాల పరిపాలన కాలంలో డీజిల్ మరియు పెట్రోల్ ధరలు అమాంతం పెంచటం ద్వారా నిత్య అవసర సరకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. గ్యాస్ సిలిండర ధరలు కూడా ఈ 8 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో 450 నుండి 1100 రూపాయలు వరకు పెంచటం తో ఇవాళ దేశ వ్యాప్తంగా ఉన్న పేద మధ్య తరగతి ప్రజలు బ్రతక లేని పరిస్తితి నెలకొందనీ ఆవేదన వ్యక్తం చేశారు. 2014 వ సంవత్సర%శీ% లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీజేపీ పార్టీ తన మెనిఫెస్టో లో ముఖ్యమైన హామీ రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఈ ఎనిమిది సంవత్సరాలుగా కాలయాపన చేయడం మినహా, కనీసం రెండు లక్షల మంది నిరుద్యోగులకు అయినా ఉద్యోగాలు ఇవ్వ లేదని నవారు మల్లారెడ్డి అన్నారు. మోడీ ప్రభుత్వం పనితీరుతో విసిగి వేసారిన చదువుకున్న యువత లో పెరిగిన నిరాశ నిస్పృహ., నిరుద్యోగులు అట్లాగే రైతులు, కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న ఇలాంటి సమయంలో విద్యార్థులు, రైతులు,కార్మికులు, మహిళల కష్ట సుఖాలను తెలుసు కోవటం కోసం నేను ఉన్నాననీ, నాతో పాటు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందనీ బరోసా ఇచ్చే ముఖ్య ఉద్దేశంగా రాహుల్ గాంధీ , భారత్ జోడో పాదయాత్ర నిర్వహించబోతున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ పాదయాత్ర గురించి పెద్ద ఎత్తున ప్రజల్లో చర్చ జరుగుతోంది..ఈ భారత్ జోడో యాత్ర తో అధికార బీజేపీ పార్టీ డిల్లీ పెద్దలకు బయం మొదలు అయింది . ఈ పాదయాత్రతో ఎక్కడ మేము ఓడిపోతం ఏమో అనే భయంతో బీజేపీ పార్టీ పెద్దలు రాహుల్ గాంధీ పైన అనవసర విమర్శలు చేస్తూ ఎవరో పనికి మాలిన కొంత మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు లకు గవర్నర్ లాంటి పదవులు ఇస్తామని, ఇతర రకాలుగా ప్రలోభల తో ఆశ పెట్టీ వారితో నిస్వార్థ పరుడు అయిన రాహుల్ గాంధీ పైన అనవసర విమర్శలు చేయిస్తున్నారన్నారు. ఈ పనికి మాలిన వారి మాటలు ప్రజలు నమ్మరని రాహుల్ గాంధీ పాదయాత్ర ముగిసిన తర్వాత డిల్లీ బీజేపీ ప్రభుత్వం పునాదులు కదలటం ఖాయం.రాబోవు ఎన్నికల్లో కచ్చితంగా ఇటు రాష్ట్రంలో అటు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనీ నవారు మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడు లో మొదలై కేరళ, కర్ణాటక రాష్ట్రం మీదుగా మన తెలంగాణ రాష్ట్రంలో పరిగి, వికారాబాద్, జహీరాబాద్ వరకు ఉంది. మహేశ్వరం నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీ యాత్ర దిగ్విజయం చేయడానికి తామంతా భాగస్వాములం అవుతామని ఈ సందర్భంగా నవారు మల్లారెడ్డి తెలియజేశారు.పెద్ద బావి వెంకట్ రెడ్డి, నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి , మాజీ జెడ్పటీసీ బంగారు సత్యనారాయణ, అమరేందర్ రెడ్డి, బంగారు బాబు, పార్టీకి చెందిన కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలు నాయక్, సంతోష శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, బండారు మనోహర్, మహిళ అధ్యక్షురాలు అమృత,పార్టీ నాయకులు ఎర్ర జై హింద్, బాల గౌని జంగయ్య, పుట్టగల్ల జగన్, బోయాపల్లి రాఘవేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ,వెంకట్ రెడ్డి, కొలన్ తిరుపతి రెడ్డి, రామ్ రెడ్డి,సుర్ణగంటి విజయ్,అశోక్, మధు, శ్రీనివాస్,లింగం,సామ వరుణ్, వినోద్ నాయక్, బీమా గౌడ్ తదితరలు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని గుండ్లపొట్లపల్లి గ్రామంలో గుడిగానిపల్లి కార్తీక్ అనారోగ్యంతో మరణించారు. వారిమృతికి సంతాపం తెలిపిన TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఉపసర్పంచ్ శ్రీశైలం, TRS పార్టీ గ్రామ అధ్యక్షులు ధార రమేష్, రాజాపూర్ మండల్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మాడేమోని శ్రీను, గోపాల్, యాదయ్య, ధార రాములు, దేవుల నాయక్, బాల్ నర్సయ్య, కృష్ణయ్య, కూమార్, శ్రీకాంత్, రవి, శివ, గ్రామస్తులు TRS నాయకులు, తదితరులు ఉన్నారు.



## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా**




హైదరాబాద్ , వార్త మిర్రర్ : గణనాధుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా అన్నారు. లంబో దరుని నవరాత్రుల సందర్భంగా ఖైరతాబాద్ వినాయక విగ్ర హాన్ని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అమీనా మాట్లా డుతూ గణేష్ ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొంది స్తాయ న్నారు. గణేష్ నవరాత్రి మహో త్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతు న్నాయని, వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటున్నదని, పూజలు, అన్నదాన కార్యక్రమా లతో మండపాలు కళకళలాడు తున్నాయని అన్నారు. ఉత్స వాలు ప్రశాంత వాతా వరణం లో శాంతియుతంగా జరుపుకో వాలని పేర్కొన్నారు. వినాయ కుని ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేటట్లు దీవించాలని కోరుకున్నానని అన్నారు.

# జహంగీర్ పీర్ దర్గాను ముంచెత్తిన వాన

**దర్గాలోకి ప్రవేశించిన వరద నీరు**

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న వక్ఫ్ బోర్డ్ సిబ్బంది, భక్తులు**

**వెంటనే మాస్టర్ ప్లాన్ అమలు చేయాలంటూ నివేదన**



వార్తా మిర్రర్, కొత్తూరు షాద్ నగర్: 50 ఎకరాల్లో 50 కోట్లతో హజ్రత్ సయ్యద్ జహంగీర్‌పీర్ దర్గాను అభివృద్ధి చేస్తున్నట్టు గతంలో ప్రభుత్వం ప్రకటించింది. అయితే మాస్టర్ ప్లాన్ పనులు చేపట్టడానికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు అమలు కాకపోవడంతో ప్రస్తుతం జహంగీర్ పీర్ దర్గాలో నిర్వాహకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భక్తులతో కోట్ల రూపాయల రాబడి ఈ దర్గాకు ఉన్నప్పటికీ, వక్స్ బోర్డ్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం జాంగిర్ పీర్ దర్గాను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉంది. అయితే అధికారుల నిర్లక్ష్యంతో చాలా వరకు ఇక్కడ అభివృద్ధి పనులు జరగలేదని విమర్శ బయలుదేరింది. తాజాగా బుధవారం కురిసిన భారీ వర్షానికి జహంగీర్ పీర్ దర్గాలోకి నీరు ప్రవేశించింది. వరద నీటి రాకతో దర్గాలో వక్ఫ్ బోర్డ్ సిబ్బంది నిర్వాహకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దర్శనం కోసం వచ్చిన భక్తులు కూడా అనేక పాట్లు పడ్డారు. నీరు ఎత్తుపల్లాల నుండి దర్గాలోకి చేరడంతో మొత్తం చెరువులు తలపించేలా నీళ్లు చేరాయి. దర్గాలోకి నీరు పెద్ద ఎత్తున రావడంతో స్థానికులు ఆవేదన చెందుతున్నారు. దర్గాలోకి వచ్చిన వరద నీటిని బయటికి పంపించేందుకు పాట్లు పడ్డారు. ఇటీవలే రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వలోని జహంగీర్‌పీర్ దర్గాలో నిర్వహించిన న్యాజ్(కందూరు)కు వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎండీ మసిఉల్లాఖాన్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్‌తో కలిసి హోంమంత్రి హాజరయ్యారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ 50 ఎకరాల స్థలం, రూ.50 కోట్లను మంజూరు చేశారని హోంమంత్రి తెలిపారు. దీనికోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. అంతకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం దర్గా అభివృద్ధికి హామీ ఇచ్చారు. అయితే పనులు చేపట్టడంలో కొంత జాప్యం జరుగుతుండడంతో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని స్థానికులు మీడియాకు తెలిపారు..

# పడిపోయిన సూర్యకుమార్ స్థానం.. బాబర్ నం.1 ర్యాంకు గల్లంతు




ఆసియా కప్ పోటీలు జరుగుతున్న వేళ టీ20 ర్యాంకులను ఐసీసీ విడుదల చేసింది. హాంకాంగ్ మినహా పాకిస్థాన్‌తోపాటు శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌ల్లోనూ రాణించలేకపోయిన భారత యువ కెరటం సూర్యకుమార్ యాదవ్ రెండు స్థానాలు కిందకు పడిపోయాడు. 2 నుంచి 4వ ర్యాంకుకు (775 రేటింగ్ పాయింట్లు) వెళ్లిపోయాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 41 బంతుల్లోనే 72 పరుగులు చేసిన భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ మూడు స్థానాలు మెరుగుపరుచుకొని 14వ స్థానంలో నిలిచాడు. కోహ్లీ నాలుగు స్థానాలు ఎగబాకి 29 స్థానంలో ఉన్నాడు.

అయితే, బ్యాటింగ్ జాబితాలో ఇప్పటివరకు నం.1 స్థానంలో కొనసాగిన పాక్ కెప్టెన్ బాబర్ ఆజామ్ స్థానం గల్లంతైంది. పాకిస్థాన్‌కే చెందిన మరో ఓపెనర్ మహమ్మద్ రిజ్వాన్ ఆ స్థానాన్ని భర్తీ చేశాడు. ఆసియా కప్‌లో ఆడిన మూడు మ్యాచ్‌లనూ రాణించి, 192 పరుగులతో టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచిన రిజ్వాన్ 815 రేటింగ్ పాయింట్లతో నం.1 స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. దీంతో బాబర్ 794 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. దక్షిణాఫ్రికాకు చెందిన మార్‌క్రమ్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

ఇక, ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్యా ఐదో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో అఫ్గాన్ కెప్టెన్ మహ్మద్ నబీ 256 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బౌలింగ్‌లో ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ మొదటి స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. బౌలింగ్ విభాగంలో ఏ భారత ఆటగాడు కూడా టాప్-10లో లేకపోవడం గమనార్హం.




# కిరియోస్ అవుట్

**సెమీసలో ఖచనోవ్, రూడ్**

**మహిళల్లో గార్సియా, సబలెంకా, జెబ్యూర్**

న్యూయార్క్: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో ఆరోసీడ్ అరియానా సబలెంకా, ఓన్స్ జెబ్యూర్, కరోలిన్ గార్సియా సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. ఈ ఏడాది వింబుల్డన్‌లో ఫైనల్ చేరి రికార్డు సృష్టించిన ట్యునీషియా నెంబర్‌వన్ క్రీడాకారిణి ఓన్స్ జెబ్యూర్ యూఎస్ ఓపెన్‌లో అదరగొడుతోంది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో ఐదోసీడ్ జెబ్యూర్ 6-4, 7-6 (7-4)తో ఆస్ట్రేలియాకు చెందిన అల్జా టామ్‌జనోవిచ్‌ను ఓడించింది. ఈ విజయంతో యూఎస్ ఓపెన్‌లో సెమీస్ చేరిన తొలి ఆఫ్రికా మహిళగా 28 ఏళ్ల జెబ్యూర్ చరిత్రకెక్కింది. ఫైనల్లో చోటు కోసం 17వ సీడ్ కరోలిన్ గార్సియాతో జెబ్యూర్ అమీతుమీ తేల్చుకోనుంది. మరో మ్యాచ్‌లో 28 ఏళ్ల గార్సియా 6-3, 6-4తో అమెరికాకు చెందిన 18 ఏళ్ల కొకొ గాఫ్‌పై విజయం సాధించి తొలిసారి గ్రాండ్‌స్లామ్ సెమీసలో ప్రవేశించింది. అంతేకాదు.. 2006లో అమేలీ మౌరెస్మో తర్వాత ఈ వేదికపై సెమీస్ చేరిన తొలి ఫ్రాన్స్ మహిళ కరోలినే. మరో మ్యాచ్‌లో సబలెంకా 6-1, 7-6(7-4)తో కరోలినా ప్లిస్కోవాపై గెలుపొందింది.

కిరియోసకు ఖచనోవ్ చెక్: రష్యాకు చెందిన 26 ఏళ్ల కారెన్ ఖచనోవ్ యూఎస్ ఓపెన్‌తో మొదటిసారి ఓ గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్లో అడుగుపెట్టాడు. క్వార్టర్‌ఫైనల్లో 27వ సీడ్ ఖచనోవ్ 7-5, 4-6, 7-5, 6-7(3-7), 6-4తో 23వ సీడ్ నిక్ కిరియోసపై గెలుపొందాడు. గతరౌండ్లో నెంబర్‌వన్ మెద్వెదెవ్‌పై అసమాన పోరాటాన్ని ప్రదర్శించిన కిరియోస్ ఇక్కడ మాత్రం ఖచనోవ్ ధాటికి చేతులెత్తేశాడు. మూడున్నర గంటలకుపైగా సాగిన ఈ ఐదుసెట్ల పోరులో ఖచనోవ్ (30) కంటే ఓ ఏస్ ఎక్కువగానే సంధించిన కిరియోస్ (31) బ్రేక్ పాయింట్ల రూపంలో అవకాశాలను చేజార్చుకున్నాడు. తొమ్మిది బ్రేక్ పాయింట్లలో రెండింటిని మాత్రమే సద్వినియోగం చేసుకున్నాడు. ఇక.. వివాదాస్పదుడిగా తనకున్న చెడ్డపేరును మరోసారి గుర్తుచేస్తూ కిరియోస్ మ్యాచ్ ముగిసిన తర్వాత రాకెట్‌పై తన ప్రతాపాన్ని చూపించాడు. ఓడానన్న అసహనంలో రాకెట్‌ను నేలకేసి కొట్టాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038